క్లుప్తంగా

నూతన కమిటీల ఎన్నిక



నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కమిటీ సభ్యులు

నాగారం : డి.కొత్తపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐల నూతన గ్రామశాఖ కమిటీలను ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా దందోలు రాజు, ఉపాధ్యక్షుడిగా గుండెబోయిన మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గైగుళ్ల నవీన్, కోశాధికారిగా జాటోతు కళింగం. కార్యదర్శిగా మొదుల మధు, సోషల్ మీడియా కన్వీనర్‌గా దేవకొండ మహేష్, ఎన్ఎస్‌యూఐ గ్రామశాఖ అధ్యక్షుడిగా మోదాల విజయ్, ఉపాధ్యక్షుడిగా పడిశాల రాఘు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరుమల్ల సృజన్, కార్యదర్శిగా గైగుళ్ల సైదులు, కోశాధికారిగా అనిల్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా రావుల ఉమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు గైగుళ్ల నాగయ్య, దేవరకొండ మల్లయ్య, కాసం భిక్షం, సంపెట యాకయ్య, వెంకటనర్సు, ప్రకాశ్, అంజయ్య, కిరణ్, సురేందర్, నరేందర్, సతీష్, గిరి, వెంకన్న, నవీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

7న సర్వసభ్య సమావేశం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 7న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ కతురోజు ఉమేష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మన్నె రేణుక అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

శంకర్‌కు నివాళి

దురాజ్‌పల్లి : పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు కోల శంకర్ 33వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్లో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్ కుమార్ ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అఖిల్ కుమార్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, శాస్త్రీయమైన ఉచిత విద్య అందించాలని శంకర్ ప్రభుత్వాలపై పోరాటం చేస్తూ అమరుడయ్యారని తెలిపారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేస్తున్న ప్రభుత్వాలపై ఆయన స్ఫూర్తితో నిరంతరం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు ప్రహరీ లేకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రహరీ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సింహాద్రి, యమున, శివమణి, కావ్య, కావేరి, అనూష, నవ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన యాదవ సంఘం మండల నాయకుడు కొత్త వెంకన్న (52) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. అతడి మృతదేహానికి డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, కట్ల నాగార్జున, ఆవుల అంజయ్య, నాగార్జున, గొర్ల అంజయ్య, కొత్త సైదులు, బైరెడ్డి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీకి పరామర్శ

మద్దిరాల : చందుపట్ల గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి శనివారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ ఆదివారం ఆయనను పరామర్శించారు. ఆయన వెంట నూతనకల్లు ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కోడూరుకు చెందిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుడు వేర్పుల వెంకన్న మామ శ్రీరాములు ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ ఆదివారం పరామర్శించారు. రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ బైరబోయిన సైదులు, ఈదురు వీరపాపయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీకాంత్‌రాజ్

గుంతలమయంగా రహదారులు

- మరమ్మతులు చేపట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు



గుంతలమయంగా మారిన చీదెళ్ల-చెట్లముకుందాపురం రహదారి



మాచారం- పొట్లపహాడ్ రహదారి..

పెన్‌పహాడ్ : మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా తయారై ప్రమాద భరితంగా మారాయి. సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారుల పరిస్థితి అధ్వానంగా మారింది. మండలంలోని చీదెళ్ల నుంచి చెట్లముకుందాపురం, చీదెళ్ల నుంచి తంగెళ్లగూడెం, అనంతారం నుంచి అనాజిపురం, మాచారం నుంచి పొట్లపహాడ్, దూపహాడ్ నుంచి లింగాల, చీదెళ్ల నుంచి మాధవరం వెళ్లే రహదారులపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు చేరి గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు గుంతల్లో అదుపు తప్పి పడిపోయి గాయాలపాలైన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గుంతలతో ప్రమాదాలు



చీదెళ్ల నుంచి చెట్లముకుందాపురం వెళ్లే రహదారిలో పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. బీటీ రహదారికి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలిచి గుంతలు కనిపించడంలేదు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

– మామిడి పరశురాములు, చీదెళ్ల

సమస్యలను పరిష్కరిస్తాం



మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారుల్లో ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే రహదారులను పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులకు అందజేశాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తాం

– గోపి, పీఆర్ఏఈ, పెన్‌పహాడ్

పట్టించుకోవడం లేదు

అనాజిపురం-అనంతారం గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయంగా తయారై వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలి.

– సైదులు, అనాజిపురం

అల్పాహారం పంపిణీ హర్షణీయం



సూర్యాపేట : రోగులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు అల్పాహారం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గండూరి రామస్వామి, గండూరి జానకమ్మ, సత్యనారాయణ, జోనాల జ్ఞాపకార్థం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు నిర్వహించనున్న అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి ఆదివారం ఉదయం ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, గండూరి ప్రకాష్, బైరు వెంకన్న, సవరాల సత్యనారాయణ, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి శంకర్, గండూరి పావనికృపాకర్, దేవిరెడ్డి రవీందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్, ఫణి, బందారు రాజా, నూకల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వాంకుడోతు వెంకన్న, మీలా వంశీ, శ్రీనివాస్, సతీష్, విజయ్, సుధాకర్, శ్రీధర్, రామాచారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీని పరామర్శించిన మంత్రి

పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం ఇటీవల తన కాలుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదివారం ఎంపీపీని పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గండూరి ప్రకాష్, నంద్యాల దయాకర్‌రెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, జీడి భిక్షం, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేత

పెన్‌పహాడ్ : భక్తాళాపురం నుంచి నేలమర్రికి వెళ్లే రోడ్డును, రోడ్డుపై నిర్మించిన కల్వర్టును ధ్వంసం చేసి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఆదివారం పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రోడ్డును ఆక్రమించుకోవడం వల్ల భక్తాళాపురం నుంచి నేలమర్రి, గాజులమల్కాపురం, చీదెళ్ల గ్రామాలకు వెళ్లే రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల బాధలు విన్న మంత్రి సానుకూలంగా స్పందించి రోడ్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వావిళ్ల రమేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ బుస్స రామయ్య, బుస్స రామస్వామి, బుస్స వెంకటేశ్వర్లు, సుంకరి వెంకన్న, రాంకోటమ్మ, పద్మ, నెమ్మాది శ్రీరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : మంత్రి జగదీష్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు



సూర్యాపేట : ఎంపీపీ నెమ్మాది భిక్షంను పరామర్శిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

తాగునీరు అందక ప్రజల ఇబ్బందులు



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

దురాజ్‌పల్లి : సూర్యాపేటలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి జరిగితే ఆరు రోజులుగా పట్టణంలో తాగునీళ్లు ఎందుకు రావట్లేదని, తాగు నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర అన్నారు. జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 20వ వార్డులో నిర్వహించిన ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో నీళ్లు రాక 6 రోజులు కావడంతో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీలో వాటర్ సప్లయ్ కొరకు ప్రత్యేకంగా ఒక ఏఈ ఉన్నప్పటికీ వాటర్ సరఫరాను పట్టించుకోకుండా కమీషన్లు వచ్చే పనులపై దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. గతంలో దేశంలో నంబర్ వన్ మున్సిపాలిటీగా ఉన్న సూర్యాపేట ప్రతిష్టను నేటి పాలకులు దిగజారుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని, బీజేపీ అధికారంలోకి వస్తేనే అందరికీ ఉచిత విద్య, వైద్యంతోపాటు అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇళ్లు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, చల్లమల్ల నరసింహ, జిల్లా నాయకులు పొలగాని ధనుంజయ్‌గౌడ్, 10వవార్డు అధ్యక్షుడు పెనుగొండ రవివర్మరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అబీద్, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్ అక్బర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పరిపూర్ణ చారి, సోషల్ మీడియా పార్లమెంట్ కో కన్వీనర్ కొప్పుల క్రాంతి రెడ్డి పాల్గొన్నారు.

మురుగు నీరు సరఫరా

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో మంచినీటికి బదులుగా మురుగు నీరు సరఫరా అవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి మంచినీటి అందించే ట్యాంక్ వద్ద పైప్‌లైన్ పగిలిపోయి చాలా కాలమైందని, దీన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఈ క్రమంలో పైప్‌లైన్ పగిలిన చోట మురుగు నీరు నిలిచి ఆ నీళ్లే ఇళ్లకు సరఫరా అవుతున్నాయని అంటున్నారు. వెంటనే అధికారులు లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



గట్టికల్లులో ట్యాంక్ వద్ద లీకేజీ అవుతున్న నీరు

దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్ ఇవ్వాలి

నూతనకల్ : దివ్యాంగులకు రూ. 6వేల పింఛన్ అందించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జహీర్‌బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్వహించిన వికలాంగులకు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీలకు అందిస్తున్న రుణాలు, గృహలక్ష్మి పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఆలీపురం శ్రీనివాస్‌రెడ్డి, దేశమల్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బత్తుల మల్లయ్య, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులుగా మేడిపల్లి సైదమ్మ, జ్యోతితో పాటు మరో ఐదుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల నాయకులు బాణాల వీరారెడ్డి, యలగందుల కృష్ణమూర్తి, బొలగాని శ్రీరాములు, మల్లయ్య, కట్టా చంద్రారెడ్డి, బాణాల మంగమ్మ, పులుసు ముత్తిలింగం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడా స్ఫూర్తి అవసరం



వట్టిఖమ్మంపహాడ్‌లో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న వేమన్‌రెడ్డి

చివ్వెంల : జీవితంలో యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే క్రీడా స్ఫూర్తి అవసరమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జీజేఆర్ కప్ క్రీడా పోటీల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్, లక్ష్మణ్ నాయక్ తండా, సేవాలాల్ తండా, తిమ్మాపురం, మోదిన్‌పురం, తుల్జారావుపేట గ్రామాల్లో క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో క్రీడలకు వస్తున్న స్పందన అపూర్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారిబాబు నాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, మండల అధ్యక్షుడు జీవన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



మాట్లాడుతున్న పోలోజు మహేష్

సూర్యాపేటటౌన్ : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యను వ్యాపారం చేస్తున్నారని, ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం లేక విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తీసుకరావాలని కోరారు. జిల్లా కేంద్రంలో అనుమతి లేని పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తండు నగేష్, చరణ్, బత్తుల ప్రవీణ్, ప్రసాద్, చంద్రశేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు



నాగారంలో కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం చేస్తున్న కడియం రామచంద్రయ్య



తిరుమలగిరి : తొండ గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



మద్దిరాల : కుక్కడంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కరపత్రాన్ని అందజేస్తున్న కృష్ణప్రసాద్

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకం, ఉచిత రేషన్, పీఎం కిసాన్, ఫసల్‌బీమా యోజన, ఆయుష్మాన్ భారత్ తదితర పథకాలను తీసుకొచ్చిందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల విస్తారక్ బ్రహ్మదేవర రత్నాకుమారి, బీజేపీ మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కడారి సుజాత, అనంతుల సోమేష్‌గౌడ్, బొబ్బలి కిరణ్, నోముల యాకూబ్, పచ్చిపాల శంకర్, అర్జున్ పాల్గొన్నారు.

తొండ గ్రామంలో ఇంటింటికీ బీజేపీ

తిరుమలగిరి : జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు ఆదివారం తొండ గ్రామంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల బీజేపీ అధ్యక్షుడు బంగారి, మాజీ ఎంపీపీ జేరిపోతుల శోభారాణి, మూల వెంకట్‌రెడ్డి, సోమయ్య, వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వంతోనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని స్వల్పకాలిక్ విస్తారక్ మోర్ల కృష్ణప్రసాద్ అన్నారు. ఆదివారం కుంటపల్లి, కుక్కడం గ్రామాల్లో కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, వడ్డాణం కిరణ్, బొమ్మెర వెంకన్న, బీసు చిన్న వీరన్న, విజయ్, విక్రమాచారి, పగిళ్ల యాకయ్య, బ్రహ్మదేవర శేఖర్, బొమ్మెర నరేష్, పొన్నం శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : ఖమ్మం జిల్లా ఇల్లందులో జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ఎనిమిదవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏపూరి గ్రామంలో రాష్ట్ర మహాసభల పోస్టర్లను సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ మండల నాయకులు కుంట రవి, లింగయ్య, పూస పెల్లి జనార్దన్, కొరివి భరత్, కొమ్ము సంతోష్, కొరివి ప్రవీణ్, కేశబోయిన వేణు, సందీప్, శివ, వేణు తదితరులు పాల్గొన్నారు.

జనగర్జన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



తిరుమలగిరి నుంచి సభకు వెళ్తున్న నాయకులు

తిరుమలగిరి : ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జన గర్జన సభకు గురువారం ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, భాస్కర్, అబ్బాస్, పరదేష్‌నాయక్, కుమార్, ప్రేమ్, శ్రవణ్, నాగరాజు, వినోద్, యాకూబ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఖమ్మంలో ఆదివారం జరిగిన ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ సభకు మండలంలో వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లాయి. వెళ్లిన వారిలో నాయకులు బి.లింగస్వామి, నల్లగుంట్ల శ్రీనివాస్, నల్లగుంట్ల రవి, కేసాని రాహుల్, ఎం.నర్సి, బి.సురేష్, యాకస్వామి, బి.ఉపేందర్, షేక్ అమీనుద్దీన్, శివ, శోభన్, నరేష్, సోహెల్, కడారి నితిన్, ఉపేందర్, చరణ్ ఉన్నారు.

నాగారం : ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభకు మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. సభకు తరలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, కడారి సోమయ్య, జాజుల వీరయ్య, వెలుగు రమేష్, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

మద్దిరాల : ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జన గర్జన సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వస్తుండటంతో మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిలి వెంకన్న, బర్పటి ఉపేందర్, తాళ్లపెల్లి సురేష్, మామునూరి ఉపేందర్, పాక అమృతమల్లు, రేసు లింగయ్య ఉన్నారు.

నూతనకల్ : ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనగర్జన సభకు మండల కేంద్రం నుంచి ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మహేశ్వరం చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లం కృష్ణారెడ్డి, నాగం జయసుధ, జటంగి గణేష్, బొడ్డుపల్లి అంజయ్య, కోనం హేమంత్, ముత్యం ప్రసాద్, సాయి, వీరమల్ల శ్రీను తదితరులు ఉన్నారు.

రూ.40వేల విలువైన వస్తువుల అపహరణ

మద్దిరాల : తాళం వేసి ఉన్న ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని చిన్ననెమిల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన ప్రకారం.. చిన్న నెమిలకు చెందిన రావుల సైదులు ఉద్యోగ రీత్యా తన కుటుంబంతో సూర్యాపేటలో ఉంటున్నాడు. ఈ క్రమంలో చిన్ననెమిలలోని తన ఇంటికి తాళం వేసి వెళ్లారు. దీంతో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం ఆ ఇంటి తాళం పగలగొట్టి రూ.40 వేల విలువైన వస్తువులను చోరీ చేశారు.

శక్తికేంద్రాలను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న నవనీత్‌రెడ్డి

కోదాడఅర్బన్ : బీజేపీ శక్తి కేంద్రాల బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ పట్టణ విస్తారక్ నవనీత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్‌లు పేర్కొన్నారు. ఆదివారం కోదాడలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ ఇన్‌చార్జ్ సాతులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ కమిటీల అధ్యక్షుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో శక్తికేంద్రాలు, బూత్ కమిటీల సభ్యులు చురుగ్గా పనిచేయాలన్నారు. ఇంటింటికి తిరిగి మోదీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే బూత్ కమిటీలను పటిష్టం చేయాలన్నారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, రాష్ట్ర నాయకురాలు నూకల పద్మారెడ్డి, కనగాల నారాయణ, యాదా రమేష్, పురుషోత్తం, రవికుమార్, లక్ష్మణ్, పిచ్చయ్య, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లం

కోదాడ రూరల్ : పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని గుడిబండ గ్రామంలో వివిధ కులాలకు చెందిన వంద కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సలీం, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గీత, నాయకులు శేషు, ఖాజా సురేష్, గాంధీ, బుచ్చయ్య, భిక్షం, అంబేద్కర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు..

గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని నల్లబండగూడెంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు.

ధరల పెరుగుదలతో కార్మికులకు ఇబ్బందులు



మాట్లాడుతున్న వెంకటనారాయణ

కోదాడఅర్బన్ : ట్రాన్స్‌పోర్టు రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడలోని సుందరయ్య భవన్‌లో జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రాన్స్‌పోర్టు కార్మికులకు నెలవారీగా భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం.ముత్యాలు, నరేష్, రాజశేఖర్, వినోద్, ఇమామ్, బాష నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుల ఘర్షణ

సూర్యాపేట క్రైం: జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ ప్రాంతంలో ఓ వైన్స్ ముందు మద్యం మత్తులో పది మంది యువకులు ఒకరిపై మరొకరు దాడి చేసుకుంటున్న వీడియో ఆదివారం రాత్రి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.